
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 233 | బుధవారం, 4-3-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 8 | వెల రూ. 5/-




## హోలీ పండుగ శుభాకాంక్షలు




హోలీ పండుగ సందర్భంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ Dr.పొదిల వెంకట్‌రమణ గారు సామాజిక తెలంగాణ తెలుగు దినపత్రిక S10NEWS చైర్మన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ మనందరి జీవితాల్లో ఆనందం, ఐక్యత, స్నేహభావం నింపాలని అన్నారు. ఈ పవిత్రమైన పర్వదినం అందరిలో ప్రేమ, శాంతి, పరస్పర గౌరవాన్ని మరింత పెంపొందించాలని, ప్రతి ఇంటిలో సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సురక్షితంగా, పర్యావరణ హితంగా సహజసిద్ధమైన రంగులు, సాంప్రదాయ పద్ధతులతో హోలీ వేడుకలను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి

# 6 నుంచి జూన్ 12 వరకు

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

**వివిధ థీమ్‌లతో 99 రోజుల కార్యక్రమం**

**ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల**

**ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం**

**సమావేశంలో పాల్గొన్న మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు**




**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించాలని, ఐదు దశల్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శాఖలవారీగా 10 వివిధ థీమ్‌లతో 99 రోజుల కార్యక్రమం నిర్వహించనున్నారు. సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సమావేశంలో మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యంపై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

2లో

## హోలీ పండుగ సందర్భంగా

### రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు




హోలీ పండుగ సందర్భంగా ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ పండుగ మనందరి జీవితాల్లో ఆనందం, ఐక్యత, స్నేహ భావం నింపాలని అన్నారు. ఈ పవిత్ర మైన పర్వదినం అందరిలో ప్రేమ, శాంతి, పరస్పర గౌరవాన్ని మరింత పెంపొందించాలని, ప్రతి ఇంటిలో సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షిం చారు. సురక్షితంగా, పర్యావరణ హితంగా సహజసిద్ధమైన రంగులు, సాంప్ర దాయ పద్ధతులతో హోలీ వేడుకలను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సంపూర్ణ చంద్రగ్రహణం

**యాదగిరిగుట్ట ఆలయం మూసివేత**

**సంపూర్ణ చంద్రగ్రహణం దృష్ట్యా యాదగిరిగుట్ట**

**ఆలయాన్ని మూసివేసిన అర్చకులు**

**రేపు ఉదయం 3 గంటల వరకు మూసివేత**

**సంప్రోక్షణ, ఆలయ శుద్ధి అనంతరం**

**నిత్యా పూజలు చేసి దర్శనానికి భక్తులకు అనుమతి**



**యాదగిరిగుట్ట,సామాజిక తెలంగాణ ప్రతినిధి):** సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు దేవాలయాలను మూసివేశారు. అందులో భాగంగా ప్రసిద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఉదయం 7 గంటలకు ఆలయ అర్చకులు, అధికారులు సమక్షంలో మూసివేశారు. బుధవారం ఉదయం 3 గంటల వరకు ఆలయం మూసే ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు తెలిపారు. రేపు ఉదయం 3 గంటల తర్వాత సంప్రోక్షణ, ఆలయ శుద్ధి, నిత్య పూజలు చేసి స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతిస్తామని వివరించారు. టీటీడీ అధికారులు చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయాన్ని మూసివేశారు. చంద్రగ్రహణం కారణంగా సుమారు 10.30 గంటల పాటు ఆలయం మూసివేత ఉంటుందని ప్రకటించారు.

2లో

## తెలంగాణలో గరిష్ఠ స్థాయికి

# విద్యుత్ వినియోగం



**హైదరాబాద్ (సామాజిక తెలంగాణ):** తెలంగాణలో విద్యుత్ డిమాండ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంది. రాష్ట్ర చరిత్రలోనే మంగళవారం అత్యధిక విద్యుత్ వినియోగం నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ 18,139 మెగావాట్ల విద్యుత్ వినియోగించినట్లు అధికారులు వెల్లడించారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు డిప్యూటీ స్పీకర్ భట్టి విక్రమార్క వెల్లడించారు. డిమాండ్కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. సమర్థంగా విద్యుత్ పంపిణీ చేస్తున్న సిబ్బందిని భట్టి విక్రమార్క అభినందించారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికం కావడం, వ్యవసాయ రంగానికి విద్యుత్ వినియోగం పెరగడంతో రాష్ట్రంలో రోజురోజుకీ డిమాండ్ పెరుగుతోంది. సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ వినియోగం అధికమవుతోంది.

# బాధ్యులెవరో గుర్తించడానికే కమిషన్ ఏర్పాటు

**'ఎలాంటి డిజైన్ ఖరారు కాకుండానే కేసీఆర్ ప్రభుత్వం**


**కాళేశ్వరం ప్రాజెక్టు పనులు చేపట్టింది'**

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు**

**చేయాలంటూ దాఖలైన**

**పిటిషన్‌పై హైకోర్టులో విచారణ**

**ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన అభిషేక్ సింఘ్వి**




**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** ఎలాంటి డిజైన్ ఖరారు కాకుండానే రూ.వేల కోట్ల విలువైన కాళేశ్వరం ప్రాజెక్టు పనులను కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిందంటూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. హై పవర్ కమిటీ, నిపుణుల కమిటీ, కేబినెట్ కమిటీలు ఇచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకోవడం గానీ, వాటి సూచనలను పాటించడం గానీ చేయలేదని, ఇంత పెద్ద ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ రిజర్వాయర్ పియర్ కుంగిపోయిన నేపథ్యంలో దానిపై విచారణ చేపట్టవద్దంటే ఎలా అని ప్రశ్నించింది. తప్పు చేసిన వారిని శిక్షించే అధికారం ప్రభుత్వానికి ఉందని, అయితే ఇలాంటి నివేదిక ఆధారంగా మాత్రం కాదంది. బాధ్యులెవరో గుర్తించడానికే కమిషన్ ఏర్పాటు జరిగిందని ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ హైకోర్టులో వాదించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఎస్కే జోషి, స్మితా సబర్వాల్ పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో జరిగిన అవకవకలపై విచారణ నిమిత్తం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్ స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్కే జోషీ దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం మరోసారి విచారణ కొనసాగించింది. హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ వాదనలు వినిపించారు. జస్టిస్ ఘోష్ కమిషన్

2లో

# విద్యా కమిషన్ నివేదిక తప్పుల తడక

## సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు ధ్వజం




**సూర్యాపేట /సామాజిక తెలంగాణ న్యూస్ మార్చ్ 03:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన విద్యా కమిషన్ నివేదిక తప్పుల తడక గా ఉన్నదని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనంజయ నాయుడు ధ్వజమెత్తారు. మంగళవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ జిల్లా కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ..... బడుగు బలహీన వర్గాల పిల్లలను విద్యకు దూరం చేయటంలో భాగంగానే ఇలాంటి సిఫారసులు చేసిందని కార్పొరేట్ కళాశాలకు కొమ్ము కాసే ప్రయత్నంలో భాగంగా విద్యా కమిషన్ ప్రవేశ పరీక్షను రద్దుచేసి ఇంటర్లో విద్యార్థి సాధించిన మార్కుల ఆధారంగా ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కల్పించాలని కోరిందని అలాగే ఫీజు రియంబర్స్మెంట్ రద్దు చేయాలని సూచించడం కూడా సరైనది కాదని ఈ పథకం ఉండడం వల్లనే గ్రామీణ మండల నియోజకవర్గస్థాయిలో నివాసం ఉంటున్న విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించగలుగుతున్నారని మరియు ఉపాధ్యాయులకు చెల్లిస్తున్న జీతాలు చాలా అధికంగా ఉన్నాయని కొత్తగా చేపట్టే నియామకాలు ఎంపిక అయ్యే వారిని తక్కువ జీతంతో కాంట్రాక్టు పద్ధతిన నియమించాలన్న సిఫార్సులను అన్ని రాజకీయ పార్టీలు,

2లో

# పశ్చిమాసియా దేశాధినేతలతో మాట్లాడిన మోదీ

**ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసిన మోదీ**

**ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ- ఒమన్, కువైట్‌లో**

**ఉన్న భారతీయుల భద్రత గురించి ఆరా తీసిన మోదీ**



**న్యూఢిల్లీ:** ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. గత 48 గంటల్లో ప్రధానమంత్రి 8 పశ్చిమాసియా దేశాల అధినేతలతో మాట్లాడారు. యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, జోర్డాన్, బహ్రెయిన్, ఒమన్, కువైట్, ఖతార్ నాయకులతో మాట్లా డారు. అటు కేంద్ర విదేశాంగ శాఖ కూడా ఆందోళ వ్యక్తం చేసింది. మరోవైపు పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితు లను పర్యవేక్షించేందుకు ఓ బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది.మంగళవారం మధ్యాహ్నం ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబాహ్ అల్ ఖలేద్, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఒమన్, కువైట్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం, భద్రతా అంశాలపై ప్రధాని మోదీ చర్చించారు. గత రెండు రోజుల్లో మొత్తం 8 దేశాధినేతలతో చర్చలు జరిపారు. ఆయా దేశాల సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను ఉల్లంఘిస్తూ

2లో

## యూఏఈ నుంచి భారత్‌కు

# చేరుకున్న ఎయిరిండియా ఫ్లైట్

**149 మంది ప్రయాణికులకు ఘనస్వాగతం పలికిన ఎయిరిండియా**

**మంగళవారం రోజు విదేశం నుంచి వచ్చిన తొలి విమానం ఇదే**

**ఎయిర్‌పోర్టుల నుంచి పరిమిత విమాన సర్వీసులు**



**న్యూఢిల్లీ:** ఎట్టకేలకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గగనతలం పాక్షికంగా తెరుచుకుంది. దీంతో అక్కడి నుంచి భారత్‌కు విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం 149 మంది ప్రయాణికులు, 8 మంది సిబ్బందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం దుబాయ్ నుంచి న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. పశ్చిమాసియాలో సైనిక ఘర్షణ జరుగుతున్న వేళ గత 24 గంటల్లో భారత్‌లోకి ప్రవేశించిన తొలి అంతర్జాతీయ విమాన సర్వీసు ఇదే. ఇక యూఏఈలో ఇరుక్కుపోయిన భారతీయులను తీసుకొచ్చేందుకు ఫుజైరా నుంచి ఢిల్లీ, ముంబయి, కొచ్చిలకు నాలుగు ప్రత్యేక విమానాలను నడుపుతామని స్పైస్ జెట్ ప్రకటించింది. యూఏఈ నుంచి భారత్‌కు పాక్షికంగా విమాన సర్వీసులు ప్రారంభమైన

2లో

# 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

(మొదటిపేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలని, మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లుల చెల్లించాలని పేర్కొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికకు నోడల్‌శాఖగా ప్రణాళికశాఖ వ్యవహరించనున్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయి, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు చేపట్టనున్నారు. మే 2న నియోజకవర్గస్థాయి, మే 22న జిల్లాస్థాయి కార్యక్రమాలు, ఈ నెల 6న ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. 99 రోజుల్లో శాఖలవారీగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ రూపకల్పించనున్నారు.

# సంపూర్ణ చంద్రగ్రహణం

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం 9 గంటలకు శ్రీవారి గర్భాలయం, మహాద్వారాన్ని అర్చకులు మూసివేశారు. మధ్యాహ్నం 3.20 నుంచి సాయంత్రం 6.47 గంటల వరకు చంద్రగ్రహణ కాలం ఉండనుంది. తిరుమలలో ఉదయం 9 గంటలకు అన్నవితరణ కేంద్రాల్లో ప్రసాదాల తయారీ నిలిపివేశారు. సాయంత్రం గ్రహణం వీడాక శుద్ధి, పుణ్యాహవచనంతో దర్శనాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. నేటి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ అనుమతిని టీటీడీ నిరాకరించింది. శ్రీవారి ఆలయంలో పలు ఆర్జిత సేవలు రద్దు చేశారు. ఇప్పటికే తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీ నిలిపివేసిన అధికారులు రేపు శ్రీవారి సర్వదర్శన టోకెన్లు జారీ పునఃప్రారంభించారు. నేడు శ్రీవాణి ట్రస్టు దాతల టికెట్ల విక్రయాలను కూడా నిలిపివేశారు. విమానాశ్రయంలో 200, రోజువారీ ఆన్‌లైన్ టికెట్ల జారీని టీటీడీ నిలిపివేసింది. భద్రాచలంలోని ఆలయాన్ని ఉదయం 8.30 గంటలకు మూసివేశారు. సంప్రోక్షణ అనంతరం రాత్రి 8 గంటలకు భక్తులకు దర్శనాలు ఉంటాయని అధికారులు తెలిపారు. జగిత్యాల జిల్లాలో వైభవంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి బ్రహ్మ పుష్కరిణిలో తెప్పోత్సవం, డోలోత్సవం జరిగింది. చంద్రగ్రహణం దృష్ట్యా ఉదయం 9 గంటలకు లక్ష్మీ నరసింహస్వామి ఆలయం మూసివేశారు. బుధవారం ఉదయం సంప్రోక్షణ, గ్రహణ హోమం అనంతరం భక్తుల దర్శనానికి అనుమతి ఉంటుందని వెల్లడించారు. ఉదయం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయ ద్వారాలు మూసివేసి ఉంటాయని అధికారులు తెలిపారు. రాత్రి 7.30 గంటల నుంచి ఆలయ ద్వారాలు తెరవనున్న అర్చకులు వెల్లడించారు. నేడు ఆలయ శుద్ధి, మంగళ వాయిద్యాలు, సుసాంధ్యం, సంప్రోక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రాత్రి 9 గంటలకు స్వామి అమ్మవార్ల మహామంగళ హారతి కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రీశైలంలో రాత్రి 9 నుంచి రాత్రి 10.30 గంటల వరకు భక్తులకు స్వామివారి అలంకార దర్శనంకానుంది.

# యూఏఈ నుంచి భారత్‌కు చేరుకున్న ఎయిరిండియా ఫ్లైట్

(మొదటిపేజీ తరువాయి)

విషయాన్ని తెలు పుతూ భారత విదేశాంగ శాఖకు చెంది న ప్రవాస భారతీయుల తరలింపు విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది. భారత్ - యూఏఈ మధ్య నడిచే రెగ్యులర్ విమాన సర్వీసుల్లో చాలావరకు ఇప్పటికీ సస్పెన్షన్ దశలోనే ఉన్నాయని భారత విదేశాంగ శాఖకు చెందిన ప్రవాస భారతీయుల తరలింపు విభాగం పేర్కొంది. మార్చి 2వ తేదీ సాయంత్రం నుంచి యూఏఈ, భారత్ మధ్య పరిమిత సంఖ్యలో విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయని వెల్లడించింది. యూఏఈలోని దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, దుబాయ్ వరల్డ్ సెంట్రల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుల నుంచి భారత్‌కు విమాన సర్వీసులు నడుస్తున్నాయని తెలిపింది. దుబాయ్‌లోని ఈ రెండు ఎయిర్‌పోర్టులను పూర్తిగా మూసివేయలేదని, కానీ వాటిలోకి ప్రవేశించే ప్రయాణికులను కఠినంగా స్క్రీనింగ్ చేస్తున్నారని విదేశాంగ శాఖ చెప్పింది. ఇక భద్రతాపరమైన ముప్పు కారణంగా యూఏఈలోని మిగతా ఎయిర్‌పోర్టులను మూసివేసి ఉంచారని తెలిపింది. ఇక ఇవే వివరాలతో దుబాయ్‌లోని రెండు ఎయిర్‌పోర్టులు కూడా అధికారిక ప్రకటనలు విడుదల చేశాయి. దుబాయ్ నుంచి 149 మంది ప్రయాణికులతో వచ్చిన తమ విమానాన్ని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా ఘన స్వాగతం పలికింది. ఈవివరాలతో ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేసింది. ఫ్లైట్ నంబర్ ఏఐ916డీలో దుబాయ్ నుంచి వచ్చిన అతిథులు, క్రూ సిబ్బందికి స్వాగతం పలికినందుకు సంతోషంగా ఉందని తెలిపింది. మంగళవారం రోజు విదేశం నుంచి భారత్‌కు చేరుకున్న తొలి విమాన సర్వీసు ఇదేనని చెప్పింది. భారతీయుల ఈ ప్రయాణాన్ని సాధ్యం చేసినందుకు భారత ప్రభుత్వానికి, పౌర విమానయాన డైరెక్టర్ జనరల్(డీజీసీఏ)కు, దుబాయ్‌లోని స్థానిక అధికార వర్గాలకు ఎయిర్ ఇండియా ధన్యవాదాలు తెలిపింది.

# విద్యా కమిషన్ నివేదిక తప్పుల తడక

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థి,ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. ప్రీ-ప్రైమరీ విద్యను పాఠశాలలకు తరలిస్తే రాష్ట్రాల్లోని 35 వేల అంగన్వాడి కేంద్రాల పరిస్థితి ఏమిటని వాటిని మూసివేస్తారా అని ఇది కేవలం ప్రభుత్వ ఖర్చు తగ్గించేందుకు చేస్తున్న కుట్ర అని దీనివల్ల అంగన్వాడి వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతుందని విద్యావేత్త అయిన ఆకునూరి మురళి ఇలాంటి సిఫార్సులు చేయడం వెనక ఎవరున్నారు అని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వం ఈ నివేదికను పెండింగ్ లో ఉంచాలని అన్ని విద్యార్థి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు మరియు అన్నియూనియన్లతో సంప్రదింపులు జరిపి వారి సూచనల మేరకు నివేదికను రూపొందించాలని ఆయన కోరారు.


# శృతిజ్ఞ అపార్ట్మెంట్స్‌లో ఘనంగా హోలీ వేడుకలు





**కరీంనగర్ జిల్లా (తిమ్మాపూర్ మండలం) మార్చి 3 (సామాజిక తెలంగాణ):** తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ శృతిజ్ఞ అపార్ట్మెంట్స్ కాలనీ వాసులు ఘనంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు అందరూ రంగులు పూసుకుంటూ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు డాన్సులు చేసుకుంటూ ఒకరు ఒకరు రంగులను చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ సంబరాలను సంతోషంగా, ఆనందంగా, ఘనంగా జరుపుకున్నారు. అపార్టెంట్ వాసులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం హోలీ వేడుకలను అందరం కలసి ఘనంగా జరుపుకుంటామని, ప్రతీ పండుగకు అపార్ట్ మెంట్ కమిటీ వారు ఏ కార్యక్రమం నిర్వహించిన అందరం కలిసి ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతీ యువకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# టమాట ధర మళ్లీ కుదేలు





**హైదరాబాద్ (సామాజిక తెలంగాణ):** టమాట మరోసారి రైతులను ముంచేసింది. ఒక్కోసారి కిలో రూ.100కు చేరి రైతులను కోటీశ్వరులను చేసిన ఈ పండే ఇప్పుడు పాతాళానికి పడిపోయింది. కిలో రూ.5 పడిపోయి అన్నదాతలకు ముట్టెడు నష్టాన్ని మిగిల్చింది. స్టాక్ మార్కెట్ క్రాష్‌లా ధర ఒక్కసారిగా పతనమవడంతో పంట చేతికొచ్చిన రైతులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. మార్కెట్‌కు తీసుకెళ్లడం కూడా వృధా అని కొన్ని చోట్ల పశువులకు ఆహారంగా వదిలేస్తున్నారు. మరికొన్ని చోట్ల తోటలకే పరిమితం చేస్తున్నారు. అప్పులు తెచ్చి పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడంతో వాటిని ఇప్పుడు తీర్చే దారెలా అని వాపోతున్నారు. హోల్‌సేల్ మార్కెట్లో కిలో ధర కేవలం రూ.5 కూడా పడటం లేదు. మరికొన్నిచోట్ల ధర గిట్టుబాటు కావడం లేదని తిరిగి తీసుకెళ్లలేక చాలామంది రైతులు అక్కడే వదిలేస్తున్నారు. ఇంతా కష్టపడితే కనీసం కూలీల ఖర్చులు కూడా రావడం లేదని కర్షకులు కన్నీరు పెడుతున్నారు. సంగారెడ్డి జిల్లా చేర్యాల మండలంలోని టమాట రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. పంట వేసే ముందు లాభాలు వస్తాయని ఆశించడం, తీరా పంట చేతికొచ్చాక మార్కెట్లో మద్దతు ధర లేక విలవిలలాడిపోవడం పరిపాటిగా మారిందని సత్తయ్య అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని రకాల వస్తువులకు సరైన ధర నిర్ణయిస్తుంది కానీ రైతులు పండించిన పంటకు మాత్రం కచ్చితమైన ధరను కేటాయించదన్నారు. మార్కెట్‌లో నెలకొంటున్న పరిస్థితులు వ్యవసాయంపైనే ఆధారపడి జీవించే కర్షకులకు కన్నీరే మిగుల్చుతోందని సత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు. టమాట సాగు గాలివాటంలా సాగే సాగు కాదు. ఒక ఎకరం టమాటా సాగు చేయాలంటే మూడు నుంచి నాలుగు సార్లు దుక్కి దున్నాల్సి ఉంటుది. మొక్కల వేర్లను ఆశించే చీడ పీడల నివారణకు అవసరమైన గుళికలు దుక్కిలో కలపాలి. పంట సరైన కాపు కాసేందుకు తగు చర్యలు తీసుకోవాలి. దీని కోసం పలు రకాల పురుగు మందులతో పాటు పోషకాలను పిచికారి చేయాల్సి ఉంటుంది. పంట కలుపుతీత, కోతకు కావాల్సిన కూలీలు ఇలా అంతా కలిపి ఎకరాకు దాదాపు రూ.30 నుంచి 32 వేలు ఖర్చవుతుంది. అయితే, పంట ఉత్పత్తి, ధర బాగుంటే ఒక కాపులోనే పెట్టిన పెట్టుబడి చేతికొస్తుంది. కానీ ప్రస్తుతం ఐదు సార్లు కాపులైనా దుక్కి దున్నినందుకు ట్రాక్టర్? ఖర్చులు కూడా రావడం లేదని టమాట రైతు సత్తయ్య వాపోతున్నారు. పంటను పసిపిల్లల్లా చూసుకుంటేనే సరైన దిగుబడినిస్తుందని సత్తయ్య చెబుతున్నారు. చంటి బిడ్డను పెంచి పెద్దయ్యాక తీరా ప్రయోజ కులు కాకపోతే ఎంత బాధపడతామో, ఆరుగాలం శ్రమించి పండించిన పంట ద్వారా కూడా చివరికి ఆశించిన ఫలితం దక్కకపోతే రైతు కూడా అంతే క్షోభ పడతాడని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఎకరానికి రూ. 30 వేలకు పైగా పెట్టుబడి, పంట చేతికందే వరకు తమ శ్రమ అంతా వృథాగా మారిందన్నారు.

# అసోం అసెంబ్లీ ఎన్నికలు

## 42 మంది అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్

అసోం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న తమ అభ్యర్థుల తొలి జాబితాను ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మంగళవారం ప్రకటించింది. 42 మందితో కూడిన ఫస్ట్ లిస్ట్‌ను రిలీజ్ చేసింది. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్, సీనియర్ నాయకులు గౌరవ్ గొగొయి జోర్‌హాట్ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. అలాగే రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పక్షనేత దేబబ్రత సైకియా నజీరా నియోజకవర్గం నుంచి బరిలో బరిలో దిగనున్నారు. కాగా, అసోం రాష్ట్రంలో 126 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ స్థానాలకు వచ్చే నెలలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. గత రెండు పర్యాయాలుగా అధికారానికి దూరమైన కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా ప్రభుత్వంలోకి రావాలని వ్యూహాలు రచిస్తోంది. అందులో భాగంగానే ప్రత్యర్థి పార్టీల కంటే ముందే కాంగ్రెస్ తమ అభ్యర్థుల లిస్ట్ రిలీజ్ చేసింది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలో ఉంది.

# భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







**వనపర్తి, మార్చి 03 (సామాజిక తెలంగాణ):** శ్రీరంగాపూర్ గుమ్మడం గ్రామానికి చెందిన BRS పార్టీ నాయకులు కీ.శే.కురుమయ్యగారు అనారోగ్యశీ వల్ల తుది శ్వాస విడిచారు. వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని ఇచ్చిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నీరజ రెడ్డి మాజీ మంత్రి వెంట గుమ్మడం సర్పంచ్ నాగేష్ నాయుడు అలాగే సింగల్ విండో చైర్మన్ జగనాథం నాయుడు మండల్ పార్టీ ప్రాజిడెంట్ రాములు మాజీ ఎంపీటీసీ చెన్నయ్య ఆంజనేయులు కర్రేస్వామి సాయినాథ్ మధు రమేష్ వెంకటేష్ రాజశేఖర్ పాలుగొన్నారు వెంట తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ 16వ వార్డు పరిధిలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు



**మక్తల్, మార్చి 03 (సామాజిక తెలంగాణ):** మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో ఆజాద్ నగర్ చౌరస్తా సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో ఇబ్బందులు పడుతుండటాన్ని గుర్తించి మంగళవారం మున్సిపాలిటీ సిబ్బందితో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో ఇప్పటికే స్థానిక వార్డు పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని సిసి రోడ్లు డ్రైనేజీలు మిషన్ భగీరథ పైప్లైన్ పనులు చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి 16వ వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు శాయ శక్తులా కృషి చేస్తానని అల్కూరి పావని తెలిపారు. కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్కూరి రవికుమార్ మున్సిపల్ సిబ్బంది స్థానిక నాయకులు కొలిమి హనుమంతు రంజాన్ రాజా ఆనంపల్లి రమేష్ కడే చూర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బాధ్యులెవరో గుర్తించడానికే కమిషన్ ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

విచారణ సమయంలో హరీశ్ రావు ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలే దన్నారు. నోటీసు ఇచ్చినప్పుడు, అడిగిన కాగితాలు ఇచ్చినప్పుడు ఏమీ చెప్పకుండా నివేదిక వచ్చాక అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. మేడిగడ్డ వంగి పోయిందని ప్రజా ప్రయోజనాల నేపథ్యంలో నిజనిర్ధారణ నిమిత్తం కమిషన్ ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. విస్తుగొలిపే అంశాలున్న నేపథ్యంలో దర్యాప్తు నిమిత్తం నివేదికను సీబీఐకి పంపిందని, అంతేగానీ రాష్ట్ర దర్యాప్తు సంస్థకు పంపలేదని సింఘ్వీ కోర్టుకు తెలిపారు. కమిషన్ విచారణ చాలా పారదర్శకంగా జరిగిందని, ఇది కక్షసాధింపు చర్య కాదని స్పష్టం చేశారు. కమిషన్ చట్టప్రకారం దర్యాప్తు జరిపి తీవ్రమైన అంశాలను వెల్లడించిందన్నారు. క్రిమినల్ కేసుల్లో ఆరోపణలను స్వతంత్రంగా నిరూపిస్తారని, అంతేగానీ నివేదికలో ఫలానా పేరాలో పేర్కొన్నారంటే సరిపోదన్నారు. కమిషన్ ఏర్పాటుకు సంబంధించి నిబంధనల్లోనే బాధ్యులను గుర్తించాలని స్పష్టంగా ఉందని సింఘ్వీ కోర్టుకు వివరించారు. మొదట ఇచ్చిన నోటీసులోనే అన్ని వివరాలున్నాయనీ, కేవలం సెక్షన్ 8బి అని మాత్రం పేర్కొనలేదన్నారు. ఈ కారణంగా విచారణ చట్ట విరుద్ధమనడానికి వీల్లేదని తెలిపారు. 100 మంది వాంగ్మూలాలు సేకరించి, క్షేత్రస్థాయిలో కమిషన్ పర్యటించి కమిషన్ నివేదిక రూపొందించిందని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ప్రకటనలో, బ్యారేజీ నిర్మాణంలోని లోపాల గురించి కమిషన్ పేర్కొందని తెలిపారు. నిపుణుల కమిటీ పరిశీలించి మేడిగడ్డలో రిజర్వాయర్ వద్దని చెప్పినా అప్పటి ప్రభుత్వం వినలేదని సింఘ్వీ అన్నారు. దీనిపై మంత్రిమండలిలోనూ చర్చించలేదని నిర్ణయం తీసుకున్న తర్వాత కూడా కేబినెట్ ఆమోదం తీసుకోలేదన్నారు. మంత్రి మండలి తీర్మానాలు లేకుండానే అన్ని పరిపాలనా అనుమతులు ఇచ్చేశారని కోర్టుకు వివరించారు. మరోవైపు ప్రాజెక్టు వ్యయం కూడా భారీగా పెరిగిందని తెలిపారు. పత్రికల్లో కథనాలు వచ్చాయన్న కారణంగా తమ ప్రతిష్ఠ దెబ్బతిందని అనడం సరికాదని స్పష్టం చేశారు. నివేదిక ఆధారంగా వారి ప్రతిష్ఠకు ఎలాంటి నష్టం జరగదని ప్రభుత్వ తరపు న్యాయవాది వెల్లడించారు. కోర్టు సమయం ముగిసిన నేపథ్యంలో ఇతరుల పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా పడింది.

# పశ్చిమాసియా దేశాధినేతలతో మాట్లాడిన మోదీ

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన దాడులను ఖండించారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ వారి ప్రజలతో ఐక్యతగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అటు పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై విదేశాంగ శాఖ కూడా తీవ్ర ఆందోళ వ్యక్తం చేసింది. పవిత్ర రంజాన్ మాసంలో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి దిగజారడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రకటనను విడుదల చేసింది. ఘర్షణ మరింత తీవ్రరూపం దాల్చడంతో పాటు ఇతర దేశాలకు కూడా విస్తరించిందని తెలిపారు. విధ్వంసం, ప్రాణనష్టం పెరుగుతుండగా సాధారణ జీవనం, ఆర్థిక కార్యకలాపాలు స్తంభించాయని పేర్కొంది. అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలు పెరగకుండా నివారించాలని, పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని భారత్? కోరినట్లు తెలిపింది. గల్ఫ్ ప్రాంత భద్రత, స్థిరత్వంలో కీలక వాటా కలిగిన సమీప పొరుగు దేశంగా ఈ పరిణామాలు తమకు ఆందోళన కలిగిస్తున్నాటని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గల్ఫ్ ప్రాంతంలో దాదాపు కోటిమంది భారతీయులు ఉన్నారనీ వారి భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించింది. భారతదేశ వాణిజ్యం, ఇంధన సరఫరా గొలుసులు ఈ ప్రాంతంపై ఆధారపడి ఉన్నాయన్న విదేశాంగశాఖ ఇక్కడి అంతరాయాలు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాలను చూపుతాయని తెలిపింది. వాణిజ్య ఓడలపై దాడులను ఖండిస్తున్నామని, ఇప్పటికే పలువురు భారతీయులు మృతిచెందారని వివరించింది. గత కొన్ని రోజుల్లో జరిగిన దాడుల్లో కొందరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు కనిపించకుండా పోయారని విచారం వ్యక్తం చేసింది.

ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణమే చర్చలు,దౌత్యానికి తిరిగి రావాలని భారత్ బలంగా పునరుద్ఘాటించింది. ఘర్షణకు త్వరితగతిన ముగింపు పలకాలని కోరింది. ఇప్పటికే అనేక ప్రాణాలు కోల్పోయినందుకు సంతాపం వ్యక్తం చేసింది. ప్రభావిత దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు అక్కడి భారతీయులతో, సంఘాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని తెలిపింది. అవసరమైన సూచనలు, హెచ్చరికలు జారీ చేస్తున్నాయని, ఘర్షణ కారణంగా చిక్కుకుపోయిన వారికి సాధ్యమైన సహాయం అందిస్తున్నాయని పేర్కొంది. రాబోయే రోజుల్లో కూడా కాన్సులర్ సేవలను చురుకుగా కొనసాగిస్తామని స్పష్టం చేసింది. ఈ ప్రాంత ప్రభుత్వాలతో పాటు ఇతర కీలక భాగస్వామ్య దేశాలతో భారత్ సంప్రదింపులు కొనసాగిస్తోందని తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి తమ సమకాలీనులతో చర్చలు జరిపారని వెల్లడించింది. పరిస్థితులను నిశితంగా గమనిస్తూ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తగిన నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. మరోవైపు పశ్చిమాసియాలో వేగంగా మారుతున్న పరిణామాలను నిశితంగా గమనించేందుకు అంతర మంత్రిత్వ బృందాన్ని (ఇంటర్ మినిస్ట్రీయల్ గ్రూపు) కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ బృందం ప్రతిరోజూ సమావేశమై పరిస్థితులను సమీక్షిస్తోందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ మంగళవారం వెల్లడించారు.

# "హోలీ సంబరాలు"



**త్రిపురారం, మార్చి 3 (సామాజిక తెలంగాణ) :** నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్ మాట్లాడుతూ ప్రతియేటా ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్షం పౌర్ణమి తిథి రోజు ఈ హోలీ పండుగను జరుపుకుంటారని చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా హోలీ వేడుకలు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకటరెడ్డి ఉపాధ్యాయులు మహేష్ వెంకట్ మొయినుద్దీన్ పరమేష్ సైదయ్య ఇంద్రారెడ్డి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగుల కేళి వలపుల హేళి



జీవితం రంగులప్రపంచం
యాంత్రికమైన జీవితం లో
ఘనీభవించిన బంధాలూ,
భావప్రకటనలూ

వసంతుని ఆగమనంతో
పరవశించి భళ్ళున పురి
విప్పుకుంటాయ్...

పదునందుకున్న పరువం
పసుపు కుంకుమ సంగమమమై
స్పర్శచందనాలకారాట పడుతుంది

నలుపెక్కిన కట్టుబాట్ల కన్నుగప్పి
గులాబీ లు దోచుకునే గుంబన
ప్రణయహేళి రసహోలీ

రంగు పడిన వెనువెంటనే
రగులుకునే పోటీలో
రంగుల రంగంలో విరబూసే రంగులరంగవల్లి



వయోభారమైనా బోసినవ్వుల
పసితనమై
కల్మషాల రంగుమాపు
ముది మనసుల ఇంద్రధనుసు

మదినిండిన దోస్తానకు
రంగుల ముసుగుకప్పే
రమ్యమైన రసహేళి
రంగుల కేళి
వలపుల హేళి...సరదాల
హోలీ

**-కొండూరి. కోటిబాబు, హైకోర్టు అడ్వకేట్. ఎస్పిటియు హైదరాబాద్.**

## ఏడుపాయల ఆలయం మూసివేత

### నేడు దర్శనాలు పున: ప్రారంభం



**పాపన్నపేట, మార్చి 03 (సామాజిక తెలంగాణ) :** చంద్రగ్రహణం నేపథ్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మండలంలోని ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారి ఆలయాన్ని మూసివేసిన ఆలయ అధికారులు మంగళవారం వేకువ జామున అమ్మవారికి అభిషేకం అలంకరణ వివిధ పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత ఉదయం 6 గంటలకు అధికారులు ఆలయాన్ని మూసివేశారు నేడు బుధవారం ఉదయం ఆలయాన్ని శుద్ధి చేసి సంప్రోక్షణ అనంతరం ఉదయం ఎనిమిది గంటలనుండి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించబడుతుందని ఆలయ అర్చకులు తెలిపారు.

## కొత్తపల్లిలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ హోలీ సంబరాలు








**జమ్మికుంట, మార్చి 3, (సామాజిక తెలంగాణ) :** జమ్మికుంట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కొత్తపల్లి పూరోవీధిలో కార్యకర్తలు, అభిమానులతో కలిసి హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగుల జల్లుల్లో సందడి చేస్తూ అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరు కున్నారు. అనంతరం ఇల్లంతకుంట క్రాస్ రోడ్ వద్ద తన తోటి కార్యకర్తలు, స్థానిక ప్రజలతో మమేకమై హోలీ పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ప్రజలతో ఆప్యాయంగా కలిసిమెలిసి, స్నేహభావం సామరస్యాన్ని ప్రతిబింబించేలా హోలీ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు పండుగను ఆనందంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## నాంపల్లి మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు



**నాంపల్లి, మార్చి, 03( సామాజిక తెలంగాణ):** మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు జరిగాయి. కుల మతాలకు అతీతంగా చిన్నారులు, యువత, మహిళలు, పెద్దలు పెద్ద ఎత్తున విధులలో గుంపులు, గుంపులుగా చేరి ఐక్యత భావం చాటుతూ ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ మండల వ్యాప్తంగా కేరింతలతో సందడి చేశారు. చిన్నారులు, యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. మండలమంతా రంగులమయమై హోలీ పండుగ వాతావరణం కోలాహలం నెలకొంది.

## సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా హోలీ పండుగ



**కూకట్పల్లి, మార్చి 3 (సామాజిక తెలంగాణ) :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో హోలీ పండుగను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు, విద్యార్థులు మరియు ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందంగా హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.హోలీ పండుగ హిందూ సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం కలిగినది. ప్రహ్లాదుడు భక్తి, హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి కలిగిన విజయాన్ని సూచించే ఈ పండుగ, సత్యం--ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తాయనే సందేశాన్ని ఇస్తుంది. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే హోలీ, మనుషుల మధ్య భేదాలను తొలగించి స్నేహం, ప్రేమ, ఐక్యతను పెంపొందించే సామాజిక పండుగగా భావిస్తారు.ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్ మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. "యువశక్తి దేశశక్తి" అనే నినాదంతో విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో ముందుండాలని సూచించారు. స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన చెప్పినట్లుగా "ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్నిబోధత" (లేచి నిలబడి, లక్ష్యం సాధించే వరకు ఆగవద్దు) యువత ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక బలం, సద్గుణాలు కలిగిన యువతే బలమైన భారతాన్ని నిర్మించగలదని వారు తెలిపారు.హోలీని పర్యావరణానికి అనుకూలంగా, సురక్షితంగా జరుపుకోవాలని, సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని మరియు నీటి వృథాను నివారించాలని ఏబీవీపీ యూనిట్ విద్యార్థులకు సూచించింది.ఈ కార్యక్రమంలో ఎబివిపి కార్యకర్తలు విశ్వవిద్యాలయ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో హోలీ సంబరాలు

### ప్రశాంత వాతావరణంలో రంగుల మయంగా మారాయి







**జమ్మికుంట, మార్చి 3 (సామాజిక తెలంగాణ) :** జమ్మికుంట పట్టణ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు. జమ్మికుంట పరిసర ప్రాంతాల్లో హోలీ వేడుకలు అద్భుతమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సంవత్సరం ప్రజలు ఆనందోత్సాహాలతో, ఐక్యతతో రంగుల పండుగను జరుపుకున్నారు.మధ్యాహ్న సమయంలో ఎలాంటి అల్లర్లు, ర్యాష్ డ్రైవింగ్ వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా వేడుకలు కొనసాగడం విశేషం. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకున్నారు.చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు కుటుంబ సమేతంగా పాల్గొని హోలీ రంగుల జల్లుల్లో సంతోషంగా మునిగిపోయారు. స్నేహభావం, సామరస్యాన్ని ప్రతిబింబిస్తూ ఈ ఏడాది హోలీ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నట్లు తెలిపారు.

## అమీర్పేట్ శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాలలో ఈ ఎస్ ఐ సి ఉచిత ఆరోగ్య శిబిరం



**అమీర్పేట్, మార్చి 3 (సామాజిక తెలంగాణ) :** అమీర్పేట్లోని శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాలలో ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. స్వర్ణోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ క్యాంపులో ఈఎస్ఐ చందా చెల్లిస్తున్న కార్మికులు మరియు వారి ఆధారిత కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేశారు ఈ ఎస్ ఐ సి మెడికల్ కాలేజ్ డీన్ డా. సురేష్ కుమార్ చవాన్, ఈ ఎస్ ఐ సి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎం. రాధికల ఆధ్వర్యంలో వైద్య బృందం మధుమేహం, రక్తపోటు, హిమోగ్లోబిన్, కంటి పరీక్షలు తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేసింది. సుమారు 250 మంది కార్మికులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వైద్య అధికారులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు సీమా, నాగేంద్ర కుమార్, రీజనల్ ఇన్చార్జ్ మొవ్వ హరికృష్ణ మరియు అమీర్పేట్ సీబీఎస్ఈ శాఖ ప్రిన్సిపల్ జ్యోతి ఫణి చందు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణ హై స్కూల్, హైటెక్ సిటీ బ్రాంచ్ లో అకడమిక్ ఫేర్ & స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఘన విజయము



**హైటెక్ సిటీ, మార్చ్ 3 (సామాజిక తెలంగాణ) :** మాధాపూర్‌లోని లిలినారాయణ హై స్కూల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అకడమిక్ ఫేర్ మరియు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (SLC) కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అకడమిక్ ఫేర్‌లో 3వ నుండి 5వ తరగతి విద్యార్థులు సైన్స్, మ్యాథ్స్, సామాజిక శాస్త్రాలు మరియు సృజనాత్మక అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను స్వయంగా వివరించడం ద్వారా సందర్శకులను ఆకట్టుకున్నారు. అదే విధంగా నిర్వహించిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్‌లో 1వ మరియు 2వ తరగతి విద్యార్థులు తమ విద్యా పురోగతి, నేర్చుకున్న నైపుణ్యాలు మరియు లక్ష్యాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించింది. ఈ కార్యక్రమానికి ఏ.జీ.ఎం. శ్రీనివాస్ రెడ్డి ఆర్ ఐ మాధవ రెడ్డి, ఆర్ & డి హెడ్‌లు శ్రీ లక్ష్మి, శర్వాణి రెడ్డి, అబేదున్నిసా, అలాగే కోఆర్డినేటర్లు శ్రీకాంత్, ఖుర్షీద్ బాను ఫర్జానా, రష్మిక ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు.పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత మరియు బాధ్యతాభావం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. తల్లిదండ్రులు కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ పాఠశాల నిర్వహణకు అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చి, విద్యా రంగంలో ఒక ప్రత్యేక అనుభవాన్ని అందించింది.

## దమ్మయాత్ర భిక్షువులచే బుద్ధవనములో ప్రత్యేక ప్రార్థనలు

### నాగర్జున కొండను సందర్శించిన బౌద్ధ భిక్షువులు




**నాగార్జునసాగర్, మార్చి3 (సామాజిక తెలంగాణ) :** దమ్మ పాదయాత్ర బౌద్ధ భిక్షువులు బుద్ధ వనములోని ధ్యాన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు. కర్ణాటక గుల్బర్గా బుద్ధ విహార నుండి ప్రారంభమైన దమ్మయాత్ర బుద్ధవనం చేరుకొనిన దమ్మయాత్ర ముగింపు ఉత్సవాలలో భాగంగా మంగళవారం గగన్ మాలిక్ ఫౌండేషన్ అధ్యక్షులు గగన్ మాలిక్ ఆధ్వర్యంలో మహస్తూపంలోని ధ్యాన మందిరంలో థాయిలాండ్ దేశం నుంచి తీసుకొచ్చిన ప్రత్యేక సామాగ్రి తో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధునికి బుద్ధ జ్యోతులను వెలిగించారు. అనంతరం ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ధమ్మా యాత్రలో పాల్గొన్న థాయిలాండ్, భారతదేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు ఇతర బౌద్ధ మతస్తులు థాయిలాండ్ రాజ కుటుంబంతో కలిసి నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. నాగార్జునకొండ మ్యూజియంలో మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ బౌద్ధ భిక్షులందరికీ మ్యూజియంలో భద్రపరిచిన బుద్ధ ధాతువులను వీక్షించే అవకాశాన్ని కల్పించారు. నాగార్జునకొండ మ్యూజియంలో భద్రపరిచిన బుద్ధ దాతువులను దర్శించి బౌద్ధ భిక్షువులు, బౌద్ధ మతస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వీరు నాగర్జున కొండలోని పునర్నిర్మిత మహాస్థూపాన్ని, సింహల విహారాన్ని సందర్శించారు. వీరితోపాటు బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, బుద్ధవనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామ్‌శ్రీ సుందర్ రావు, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బోనకల్ పంచాయతీ ఆధ్వర్యంలో కోతులను పట్టివేత



**బోనకల్, మార్చి03 (సామాజిక తెలంగాణ):** మండల కేంద్రంలో కోతుల బీభత్సం రోజురోజుకీ పెరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే. కోతులు గ్రామంలోని ప్రజలను భయం బ్రాంతులకు గురి చేస్తున్నాయని బోనకల్ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి ఉప సర్పంచ్ బానోతు కొండ, వార్డు నెంబర్లు వెంటనే స్పందించి బోనకల్ సర్పంచ్, ఉపసర్పంచ్ బానోతు జ్యోతి, కొండ, ఆధ్వర్యంలో కోతులను పట్టే వారిని పిలిపించారు.మంగళవారం బోనకల్ గ్రామంలో కోతులను పట్టడం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి,ఉపసర్పంచ్ కొండ, మాట్లాడుతూ. కోతులను పట్టించడం చాలా ఖర్చుతో కూడుకున్నదని ఈ ఖర్చు పంచాయతీ ఖర్చు కింద రాదని గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారి అభ్యర్థన మేరకు కోతులను పట్టించడం జరుగుతుందని, ఇది భారీ ఖర్చుతో కూడుకున్న కార్యక్రమమని కావున ఈ విషయాన్ని ప్రజలు గమనించి విస్తృతంగా విరాళాలు అందించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, తెల్లాకుల శ్రీనివాసరావు, మోర్ల శ్రీనివాసరావు, తేళ్లూరి రమేష్, మరీదు శివ, అంతోటి రవి, ప్రసాద్, యార్లగడ్డ రమేష్, జరపల శివకృష్ణ, ఎస్.కె బాజీ, వార్డు నెంబర్లు మరీదు శేషు, అంతోటి శ్రీను, అంతటి సునీత, ఎస్కే మీరా, జరపల లావణ్య, ఉప్పర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బ్రదర్ టీమ్ ఆధ్వర్యంలో జమ్మికుంట కాలేజీ గ్రౌండ్‌లో హోలీ హంగామా రేన్ డాన్స్, లైవ్ డీజేతో రంగుల సందడి










**జమ్మికుంట, మార్చి 3 ,(సామాజిక తెలంగాణ) :** ముందుగా పట్టణ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు. జమ్మికుంట కాలేజీ గ్రౌండ్‌లో బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ ఫెస్టివల్ హంగామా కార్యక్రమం ఉత్సాహభరిత వాతా వరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ మరియు జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు యువతకు హోలీ పండుగను ఆనందంగా, కానీ బాధ్యతతో జరుపుకోవాలని సూచించారు. పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుంచి యువతీ యువకులు భారీ సంఖ్యలో సుమారు 700 మంది పాల్గొని రేన్ డాన్స్, లైవ్ డీజే సంగీతంతో రంగుల జల్లుల్లో సందడి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. బ్రదర్స్ టీం నిర్వాహకులు పాల్గొన్న వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు సమకూర్చడంతో కార్యక్రమం సజావుగా సాగింది. హోలీ పండుగ ఉత్సాహం, ఐక్యత, స్నేహభావాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుక నిలిచింది.

## చికిత్స పొందుతూ యువతి మృతి



**పాపన్నపేట, మార్చి 03 (సామాజిక తెలంగాణ) :** పురుగు మందు తాగి చికిత్స పొందుతూ ఓ యువతి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్, తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన జిన్న దుర్గాభవాని(24) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో తరచు బాధపడుతూ ఉండేది అనారోగ్య విషయమై ఇంట్లో బాధపడుతూ గత నెల 27 శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో యువతి పురుగు మందు తాగింది. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## హోలీలోని రంగుల మాదిరిగా అందరూ కలిసిమెలిసి ఉండాలి

### బిఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్



**ఆర్మూర్, మార్చి 03 (సామాజిక తెలంగాణ):** చెడుపై మంచి విజయమే హోలీ పండుగ అని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సిఏ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో హోలీ పండుగ సందర్భంగా మంగళవారం జర్నలిస్టులు ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ కు రంగులు పూసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ అంటే రంగుల పండుగనే కాకుండా చెడుపై విజయం అనే అర్థం ఉందన్నారు. ఈ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. హోలీలోని రంగుల మాదిరిగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన కోరారు. ఫౌండేషన్ తరపున గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని రాబోయే రోజుల్లో సైతం కార్యక్రమాలు చేపడతామన్నారు. జర్నలిస్టు మిత్రులకు రాజశేఖర్ రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సాత్ పుతే శ్రీనివాస్, శ్రావణ్, నరేందర్, గోజురు మహిపాల్, బారడ్ గణేష్, మహేష్, తమ్మె వినోద్, వెంకటేశ్వర్లు, వినోద్, మ్యాక దినేష్, సామ సురేష్, ఘటడి అరుణ్, సాయి, అనిఫ్ ఫౌండేషన్ సభ్యులు రజని కిరాడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు హోలీ శుభాకాంక్షలు..**

ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు.ఈ పండుగను పేద, ధనిక అనే భేదం లేకుండా రంగుల మాదిరిగా కలిసిపోయి ఉల్లాసంగా జరుపుకోవాలన్నారు. అయ్యప్ప ఫౌండేషన్ తరపున రాబోయే రోజుల్లో మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు.

# శివ్వారంలో దోమల నివారణకు చర్యలు



**మంచిర్యాల, మార్చ్ 3, సామాజిక తెలంగాణ) :** జైపూర్ మండలం శివ్వారం లో దోమల నివారణకు చర్యలు చేపట్టిన సర్పంచ్ తాళ్ళ పెల్లి అంజన్ గౌడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా గ్రామంలో దోమల ఉధృతి విపరీతంగా ఉండటం వలన గ్రామపంచాయతీ సిబ్బందితో సాయంత్రం సమయం లో ప్రతి వాడ వాడకు నలుమూలల తిరుగుతూ ఇంధనంతో నడిచే యంత్ర పరికరం(ఫాగింగ్)తో దోమల బెడదను అరికట్టేందుకు నివారణ చర్యలు చేపట్టామని వారు తెలియజేశారు. దోమల ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి నివారణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.గ్రామంలో నీటి నిలువలు, గుంతలలో నీరు, ఇంటి ఆవరణ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.

## హోలీ జరుపుకున్న నవనాథపురం జర్నలిస్టులు



**ఆర్మూర్, మార్చి 03 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ పట్టణం నవనాథపురం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టులు మంగళవారం ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగను జరిపారు. జర్నలిస్టులు సాత్ పుతే శ్రీనివాస్, నరేందర్, శ్రావణ్, గోజూరు మహిపాల్, బారడ్ గణేష్, మహేష్, తమ్మి వినోద్, రాకేష్, వెంకటేశం గుప్తా, మ్యాక దినేష్, వినోద్, సామ సురేష్, గటడి అరుణ్, సాయి, అనిఫ్‌లు ఒకరి నొకరు రంగులు పూసుకొని హోలీ సంబరాలు జరిపారు. ఆర్మూర్ ఏసిపీ కార్యాలయానికి వెళ్లి ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఆలూరు రోడ్డు వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ కాట్ పల్లి వెంకటరెడ్డి వద్దకు వెళ్లి జర్నలిస్టులు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు చెప్పారు. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ హౌసింగ్ బోర్డ్ వద్ద ఉండడంతో ఆయన వద్దకు వెళ్లి జర్నలిస్టులు రంగులు పూసి హోలీ సంబరాలు జరిపారు. మహాలక్ష్మి కాలనీలో నివసిస్తున్న అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ వద్దకు వెళ్లి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ కే కాంప్లెక్స్ వద్ద యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్ ను జర్నలిస్టులు కలిసి రంగులు పూసి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ లు రాజశేఖర్, అయ్యప్ప శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు రజనీష్ కిరాడ్, సాత్ పుతే గంగాధర్, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు





**మందమర్రి, మార్చ్ 3, (సామాజిక తెలంగాణ):** మందమర్రి పట్టణ వ్యాప్తంగా హోలీ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు పెద్దలు అందరూ రంగులు పూసుకుంటూ ఒకరి కొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగుల షాప్‌ల వద్ద రంగులను కొనుగోలు చేస్తూ ఒకరి కొకరు రంగులు పూసుకోవడం జరిగింది. పిల్లలు రంగులు నీళ్లలో వేసి జల్లుకున్నారు. రామన్ కాలనీ, యాపాల్ మార్కెట్ ఏరియా పాలచెట్టు, శ్రీపతి నగర్ తదితర ఏరియాలలో రంగులను చల్లుకుంటూ కనిపించారు.ఈ సందర్భంగా పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు పట్టణ ప్రజలు, అధికారులు, నాయకులతో కలిసి హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో హోళీ దహన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సార్ నగర్ సి.ఐ శ్రీనివాస్ రెడ్డి



**సనత్ నగర్, మార్చ్ 3, (సామాజిక తెలంగాణ):** సనత్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ కాలనీలో కాలనీ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టర్ కొత్తపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో హోళీ దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ నగర్ సిఐ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి హోళీ దహన కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. అందరికీ హోళీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కొత్తపల్లి అర్జున్ గౌడ్ సీఐను శాలువాలతో ఘనంగా సన్మానించి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా ఈ పండుగను అందరూ జరుపుకుంటారని ప్రతి ఇంట ఆనందాలు విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రాజారాం కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖ ఇన్స్పెక్టర్ మృతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చ్.3, (సామాజిక తెలంగాణ) :** జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇదారం క్రాస్ రోడ్ వద్ద ఘోర ప్రమాదం సంభవించింది. సోమవారం రాత్రి 9:30 గంటలకు రోడ్డు పై వాణిజ్య పన్నుల శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ మంచిర్యాల్, అలపురి అనురాగ్ వయస్సు (35), టీఎన్జీవోస్ కాలనీ నస్పూర్, తన విధుల్లో భాగంగా అతనితో ఉన్న సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తుండగా ఇందారం వైపు నుండి మారుతి సియాజ్ కారును నడిపిస్తున్న డ్రైవర్ అనుపమ్ కుమార్ అనే వ్యక్తి అతివేగంతో అజాగ్రత్తగా కారును నడుపుకుంటూ వచ్చి అలపురి అనురాగ్ కు ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయమై శరీర భాగాలకు గాయాలై రక్తస్రావం ఐ అక్కడికక్కడే చనిపోయాడు అని తన తల్లి అయిన అలపురి మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించి నట్లు స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతుని వివాహం అయి ఇద్దరు పిల్లలు ఒక బాబు ఒక పాప ఉన్నట్లు వారు తెలియజేశారు.

# పేపర్ బాయ్ స్థానం నుండి కోట్లాది రూపాయలకు పడగలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 3, (సామాజిక తెలంగాణ) :** జైపూర్ మండల కేంద్రంలో పేపర్ బాయ్ స్థానం నుండి కోట్లాది రూపాయలకు పడగెత్తిన ఓ పాత్రికేయుడి కథనం. వార్తల పేరుతో అధికారులను, సామాన్యులను పీడించడంలో ఇతన్ని మించిన వారు ఎవరు లేరు అనడం వాస్తవం. జర్నలిజం ముసుగులో సాగుతున్న అక్రమ సామ్రాజ్యం పునాదులు కదులుతున్నాయి. ఒక సామాన్య పేపర్ బాయ్ స్థానం నుండి కోటేశ్వరుడి వరకు సాగిన ఒక వ్యక్తి ప్రస్థానం వెనుక ఉన్న చీకటి కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏ పని చేయకుండా జర్నలిజాన్ని వృత్తిగా మార్చుకొని అమాయకమైన అధికారులను, సామాన్యులను పీడిస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. తోటి పాత్రికేయుడుతో కలిసి అధికారుల చిన్న పొరపాట్లను భూతద్దంలో చూపిస్తూ, వార్తలు రాస్తామని బెదిరించి లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని సమాచారం. ప్రొద్దున పేపర్ బాయ్‌గా పనిచేసి, దొబ్బుడు బండి ద్వారా దినమంతా గోలి సోడలు అమ్మిన సాధారణ జీవితం గడిపిన పరిస్థితుల నుండి మండలాన్ని శాసించే స్థాయికి ఎలా ఎదిగాడు అనేది ప్రశ్నార్థకంగా మారింది?. ప్రస్తుతం మండల కేంద్రంలో బినామీ పేర్లతో రెండు భారీ భావన సముదాయాలు ఉండగా, జైపూర్ మెయిన్ సెంటర్లో మరో బిల్డింగ్ నిర్మాణ దశలో ఉందని స్థానికుల సమాచారం. పవర్ ప్లాంట్ లో ఒక అంబులెన్స్, రెండు కార్లు లీజుకు నడుస్తున్న అని అన్నారు. గతంలో ఒక ఇసుక కాంట్రాక్టర్ యజమానిని బెదిరించి,





ఉచితంగా ట్రాక్టర్లను అతని దగ్గర నుంచి పొందాడు. తోటి విలేకరుడితో కలిసి ఓ కంపెనీని బ్లాక్ మెయిల్ చేసి నాలుగు షెడ్ల నిర్మాణ ఒప్పందం కుదురుచుకొని, ఇతరులకు కమిషన్ బేస్‌లో కాంట్రాక్టును అమ్ముకున్నారు. పవర్ ప్లాంట్‌లో ఉన్నత అధికారులను బెదిరించి, ఇసుక దందా, కంకర దందా, మట్టి దందా తనతో పాటు తన తోటి పాత్రికేయుడికి మాత్రమే ఇచ్చేలా అధికారులను తప్పుడు వార్తలతో ఒత్తిడికి గురి చేస్తున్నాడనే అతనిపై ఉన్న అతిపెద్ద ఆరోపణ. ప్లాంట్ లోకి డైలీ లేబర్ ను వారి ద్వారానే తీసుకోవాలని, ఉద్యోగాలు సైతం వారు చెప్పిన వారికి మాత్రమే ఇవ్వాలని, లేదంటే వార్తలు రాస్తామని బెదిరింపులే... ఈ పేపర్ బాయ్ అక్రమార్కుడు మాత్రం ఒకే పత్రికలో 10 సంవత్సరాల పాటు కొనసాగుతూ అక్రమ దందాల్లో పాతుకుపోయాడు. ఈ మధ్యలో తప్పుడు వార్త రాసినందుకు

**- పాత్రికేయుడి అక్రమాలకు...యాజమాన్యం పక్కకు పెట్టే!**

**- కాళ్లపై పడుతూ లక్షల రూపాయలతో బేరసారాలు**

యాజమాన్యం పక్కన పెట్టిన కూడా లక్షల రూపాయలు ఖర్చు పెట్టి యాజమాన్యంతో బెరసారాలు ఆడుతున్నాడని నమ్మదగిన సమాచారం. ఫిర్యాదు చేసిన అధికారితో కాళ్ళ బేరమాడుతూ ప్లాంటులో పట్టు కోసం ఈ పాత్రికేయు పాకులాడుతున్నాడు. అసలు విషయం ఏమిటంటే కాంట్రాక్ట్ అవకాశాలు తిరస్కరించినందుకు ఎస్టీపిపి అధికారిపై తప్పుడు కథనాలు రాశాడు. ప్రింట్ మీడియా యాజమాన్యానికి ప్లాంట్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో పత్రిక నుండి తప్పుడు కథనం రాసినందుకు తొలగించారు. ఫిర్యాదు అధికారితో కాళ్లభేరం ఆడుతూ పత్రిక యజమాన్యంతో లక్షల రూపాయలతో బేర సారాలు ఆడుతున్నాడని నమ్మదగిన సమాచారం.

గత ఐదు సంవత్సరాల నుండి నిత్యవసర సరుకులు, దుకాణం కాంట్రాక్ట్ అనుమతులు తోటి పాత్రికేయుడికే దక్కుతున్నాయి.కొత్తగా వచ్చిన అధికారి నిబంధనలకు విరుద్ధంగా ఎలా టెండర్ చేపడతారని ప్రశ్నించినందుకు, ఈ పేపర్ బాయ్ పాత్రికేయుడు కలుగజేసుకొని ప్లాంట్ అధికారులపై లేనిపోని ఆరోపణలు చేస్తూ వార్తలు వ్రాయడం ద్వారా మండల వ్యాప్తంగా పెద్ద సంచలనంగా మారింది.

## పిట్ల మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా బిజెపి నాయకులు కేతావత్ రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు





**సనత్ నగర్, మార్చి 03 (సామాజిక తెలంగాణ) :** ఈఎస్ఐ హాస్పిటల్ మెయిన్ రోడ్‌లో గల శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో దేవాలయకమిటీ చైర్మన్ మరియు మూసాపేట్ డివిజన్ బిజెపి పూర్వ అధ్యక్షులు శ్రీ పిట్ల మనోహర్ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు కేతావత్ రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదలు శ్రీ బంగారు మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకొని అనంతరం బిజెపి నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు కలిసి కేతావత్ రమేష్ గారికి పూల మాలలతో సత్కరించి శాలువాలు వేసి జన్మదిన కేక్ కట్ చేయించి వారిని ఆశీర్వదించారు. కేతావత్ రమేష్ వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజు, అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు క్రాంతి కుమార్, రమేష్, నిఖిల్, శ్రీనాథ్, భాస్కర్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

**- జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్**



**వికారాబాద్ జిల్లా, మార్చి 03 (సామాజిక తెలంగాణ)** :హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో రంగుల వేడుకలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు స్నేహభావం, ఐక్యత, సోదరభావాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. “మంచి చెడుపై గెలుపును సూచించే రంగుల పండుగ అయిన హోలీ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగును, ఆనందాన్ని నింపాలి” అని ఆమె అన్నారు. అలాగే, జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబ సభ్యులని, నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే సిబ్బందికి ఇటువంటి వేడుకలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి పరస్పర ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఉమెన్ ఇన్స్పెక్టర్, ఇన్స్పెక్టర్ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ లు, ఆర్ ఎస్ ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మక్తల్ మినీ స్టేడియంలో ప్రాక్టీస్ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన - వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని



**మక్తల్, మార్చి 03 (సామాజిక తెలంగాణ) :** మక్తల్ మినీ స్టేడియంలో మంగళవారం రోజు అండర్ 14 విభాగంలో మరికల్ కంట్రీ క్లబ్ జట్ల మధ్య ప్రాక్టీస్ మ్యాచ్ స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని టాస్ వేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఇరు జట్ల ఆటగాళ్లను పరిచయం చేసుకొని వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక మానసిక ఆరోగ్యాన్ని అందివ్వడమే కాకుండా మనుషుల మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు చిన్నారులను క్రమం తప్పకుండా క్రీడల్లో రాణించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు క్రీడా శాఖ మంత్రి అయిన వాకిటి శ్రీహరి గారు సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో నూతన క్రీడా పాలసీ తీసుకొచ్చారని ఇందులో భాగంగా క్రీడలకు పెద్దపీట వేశారని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుంచి ఒలింపిక్స్ లాంటి అంతర్జాతీయ స్థాయి ఈవెంట్లకు చేరుకునేలా క్రీడాకారులను తయారు చేయడమే నూతన క్రీడా పాలసీ ఉద్దేశమని తెలిపారు. స్పోర్ట్స్ రిజర్వేషన్లను సైతం రాష్ట్ర ప్రభుత్వం పెంచే ఆలోచనలో ఉందని తెలిపారు దాదాపు 25 కోట్ల రూపాయలతో మక్తల్ మినీ స్టేడియాన్ని మంత్రి వాకిటి శ్రీహరి గారు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నారని, అతి త్వరలో మక్తల్ మిని స్టేడియం రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ నిర్వాహకులు లక్ష్మీనారాయణ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్కురి రవికుమార్ కోచ్ వల్లి ఉద్దీన్ నర్సింగ్ యాదవ రాజ్ భాస్కర్ గౌడ్ అన్నం పల్లి రమేష్ కడే చూర్ రాజేష్ కుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఘనంగా హోలీ వేడుకలు

**మందమర్రి మార్చి 3, (సామాజిక తెలంగాణ):** మందమర్రి మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పిల్లలు పెద్దలు అందరూ రంగులు పూసుకుంటూ ఒకరి కొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రంగుల షాప్ ల వద్ద రంగులను కొనుగోలు చేస్తూ ఒకరి కొకరు రంగులు పూసుకోవడం జరిగింది. పిల్లలు రంగులు నీళ్లలో వేసి జల్లుకున్నారు. రామన్ కాలనీ,యాపాల్ మార్కెట్ ఏరియా పాలచెట్టు, శ్రీపతి నగర్ తదితర ఏరియాలలో రంగులను చల్లుకుంటూ కనిపించారు.ఈ సందర్భంగా పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు పట్టణ ప్రజలు, అధికారులు,నాయకులతో కలిసి హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## ఇరాన్ మీద అంత ప్రేమ ఉంటే ఇరాన్‌కు వెళ్లిపోవచ్చు

**-నాగర్ దొడ్డి తిరుమల్**

**ఇరాన్ లీడర్ చనిపోతే ఇరాన్ ప్రజలే సెలబ్రేట్ చేసుకుంటుంన్నారు**

**మన భారత దేశం లో పుట్టిన మీకు ఎం అయ్యింది తెగ ఏడుస్తున్నారు?**



**జోగులాంబ గద్వాల జిల్లా, మార్చి 03 (సామాజిక తెలంగాణ) :** గత కొన్ని రోజులుగా ఇతర దేశాలలో యుద్ధాలు జరుగుతున్నాయి అయితే ఇందులో భాగంగా ఇరాన్ దేశంలో అక్కడ ఉన్న ఇరాన్ అధ్యక్షుడు మరణించడం తెలిసిందే అయితే ఇరాన్ అధ్యక్షుడు చనిపోతే భారతదేశంలో ఉండి భారత దేశం లో పుట్టి ఇక్కడ పహాల్ గామ్ అటాక్‌లో 26 మందిని చంపేసి నపుడు మాట్లాడి నోడు లేదు, బంగ్లాదేశ్ లో హిందువులను చంపినప్పుడు మాట్లాడినోడు లేదు, పాకిస్థాన్ లో హిందువులను చంపినప్పుడు మాట్లాడినోడే లేదు, కానీ ఇప్పుడు ఇండియాకి శత్రు దేశం అయినటువంటి పాకిస్థాన్ కి సపోర్ట్ చేసిన ఇరాన్ వాళ్లు ఎవరో చనిపోతే అక్కడ ఉన్న సొంత దేశం వాళ్ళే సంతోషంగా సెలబ్రేషన్స్ చేసుకుంటే ఇండియాలో ఉన్న వాళ్ళు రియాక్ట్ అయితున్నారు, ధర్నాలు, చేస్తున్నారు. రోడ్ల మీద కి వస్తున్నారు అంటే ఇప్పుడు ఇరాన్ కి సపోర్ట్ చేసే వాళ్ళను ఎం అనాలి సొంత దేశ శత్రువులు అనాలా లేక తల్లి లాంటి నా భారతదేశంలో పుట్టి (తల్లి పాలు తాగి రొమ్ములు గుదినట్టు) వ్యవహారిస్తున్న వారు దేశం మీద ప్రేమ లేకపోతే ఇరాన్ వెళ్లి పోవచ్చు అని నాగర్ దొడ్డి తిరుమల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సద్గురువులు శ్రీశ్రీశ్రీ ఆసురి మరింగంటి నరసింహ చార్యుల ఆధ్వర్యంలో ఘనంగా సుదర్శన మహా జ్వాల నరసింహ యాగము



**జూకల్, మార్చి 3 (సామాజిక తెలంగాణ) :** సద్గురువులు శ్రీశ్రీశ్రీ ఆసురి మరింగంటి నరసింహ చార్యుల ఆధ్వర్యంలో సుదర్శన మహాజ్వాల నరసింహ యాగము ఘనంగా నిర్వహించారు, ఈ పౌర్ణమి ఎంతో విశేషమైనదని నరసింహ స్వామి విష్ణువు యొక్క అత్యంత ఉగ్రమైన మరియు రక్షక అవతారం. హిరణ్యకశిపుని సంహరించి, భక్త ప్రహ్లాదుని రక్షించడానికి, మానవ శరీరం-సింహం ముఖంతో (నర-సింహ) వెలిశారుఅని అన్నారు గురువులు, ఈ అవతారం దుష్టశక్తులను నాశనం చేసి, అపారమైన మానసిక శక్తిని, భయాల నుండి రక్షణను ప్రసాదిస్తుందని నమ్ముతారు. ఇందులో భాగంగానే సుదర్శన మహా జ్వాల నరసింహ యాగాన్ని ప్రతి పౌర్ణమికి నిర్వహిస్తున్నామని తెలిపారు, అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసి హోలీ శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ ఉప సర్పంచ్ ను సన్మానించిన జీకే నర్సారెడ్డి



**ఆర్మూర్, మార్చి 03 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మండలం మంథని గ్రామ ఉప సర్పంచ్ ను బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జీకే.నర్సారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించి హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వకీల్ గంగారెడ్డి మాట్లాడుతూ మంథని గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే డ్రైనేజీ సమస్యలు తీర్చడానికి 10 లక్షల నిధులతో పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పర్వదినం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు

రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ పార్లమెంటు సభ్యులు




**వనపర్తి, మార్చి 03 (సామాజిక తెలంగాణ):** ఈ రంగుల హోలీ తో మీ జీవితం సంబరాలమయం కావాలని ఆశిస్తూ.... మీకు మీ కుటుంబ సభ్యులకు హోలీ పండుగ శుభాకాంక్షలు. గెలుపునకు సూచికగా ‘కామ దహనం’తో ప్రారంభమయ్యే హోలీ పండుగ మనందరి జీవితాల్లో కొత్త రంగులు అద్దుతుంది. హోలీ పండుగ సందర్భంగా బంధుమిత్రులతో, సాటివారితో ఆనందం పంచుకుని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. హోలీ పండుగ సందర్భంగా అందరికి మరొక్కమారు శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

మీ

రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు